# పారిపో! పారిపో!

జగదీష్ గుంటూరు



## ఆమె శార్దూలం నోట తప్పించుకుని పరిగెడుతున్న భీతహరిణి

* * *

"జీతం అందుకుని యింటికొచ్చావ్ జేబులు చూస్తే ఖాళీ ఈ సంసారం ఎలా గడుస్తుందనుకున్నావ్? నా కడుపు కట్టుకుని ఈ రెండు ముద్దలు నీకోసం వుంచితే మాంచి కూరలు లేవని ఒళ్ళు మత్తెక్కి గిన్నెతో తిరిగి నన్నే కొడ్తున్నావ్? మనిషి జన్మ ఎత్తగానే సరిపోయిందా? కనీస జ్ఞానమైనా వుండాలి ఛీ ఛీ " అంది కోపంగా సుమతి

ఆమె గుండెలు కోపంతో ఎగసిపడ్తున్నాయ్

వీరాసామి మళ్ళీతాగొచ్చాడు!

"ఏవిటే నం నాకే నీతులు నేర్పుతున్నావ్ " వూగుతూ లేచి దగ్గర్లో వున్న కత్తిపీటతో మీదకొచ్చాడు వీరాసామి

"అమ్మో" అంటూ దెబ్బ తప్పించుకుని బయటపడి పరిగెడుతోంది సుమతి ఆమెకంతా గాభరాగా వుంది వెనుక నుండి చేతిలో కత్తిపీటతో బూతులు కూస్తూ తరుముకొస్తున్న భర్త

గబ గబా నడుస్తోంది పరుగులాంటి నడక అది ఎటు వెళ్తుందో ఎలా వెళ్తుందో ఆమెకే తెలియదు

వెను తిరిగి చూసింది భర్త జాడ లేదు

"హమ్మయ్య"

మనసంతా చికాకుగా వుంది బాగా అలసిపోయింది సుమతి దూరంగా ట్యూబ్ లైట్ల వెలుతురు

ఖర్గపూరు స్టేషను

రిక్షాలన్నీ వరుసగా బారులు తీరినట్లు నిల్చివున్నాయి నిద్ర పోతూ కొందరు రిక్షా వాళ్ళు

ఈల ఉలిక్కి పడింది సుమతి వెంబడిస్తున్నారు వారు భయమేసింది సుమతికి గబ గబా అడుగులు వేస్తోంది దూరంగా ఒక లోకల్ ట్రైన్ ఎక్కి ఓ మూలగా కూర్చుని వారిని పరిశీలిస్తోంది కొంతసేపు అక్కడే తచ్చాడి వెళ్ళిపోయారు వారిద్దరూ

ఒక్క నిముషం కళ్ళు మూసుకుని తను కూర్చున్న సీటు వెనుకకు చేరబడింది ట్రైన్ కదిలింది ఖర్గపూరు నుండి హౌరా వెళ్ళే ఆఖరు లోకల్ ట్రైన్ అది సమయం రాత్రి పదకొండున్నర కావొస్తోంది

* * * * * *

అది హౌరా స్టేషను

అర్ధరాత్రి ప్లాట్ ఫారం మీద వెళ్లగా నడుస్తోంది సుమతి

గేటు దగ్గర టికెట్ చెకర్ లేడు గబ గబా గేటు దాటి బయటకొచ్చింది అక్కడ ఎంతో మంది ప్రయాణీకులు అస్తవ్యస్తంగా నిద్రపోతున్నారు ఖాళీగ సిమ్మెంటు బల్ల కనిపిస్తే కూర్చుంది

ఆకలి దంచేస్తోంది సుమతికి కొంం దూరంలో ఒక మీసాల వాడు దుప్పటి సగం వరకు కప్పుకుని పావు రొట్టె నములుతున్నాడు బహుశ మిలిటరీవాడు కాబోలు

చూసి వెకిలిగా నవ్వాడు వాడి చేతిలో రొట్టెను చూడగానే సుమతి ఆకలి రెట్టింపయింది పరిస్థితి గమనించాడు మీసాలవాడు తీసుకోమన్నట్టు ఒక పావు రొట్టెను చూపిస్తున్నాడు సుమతికి తీసుకోవడానికి సిగ్గు వేసింది అభిమానం అడ్డొచ్చింది చుట్టూ పరిశీలించింది ఎవరైనా చూస్తున్నారేమోనని అందరూ మంచి నిద్రలో వున్నారు మీసాల వాడి దగ్గరగా వెళ్ళింది సుమతి రొట్టె అందుకోబోయింది వాడు అదే అదనుగా ఆమెను పట్టుకుని బాహువుల్లో బిగించి ముద్దుపెట్టుకున్నాడు ప్రతిఘటించే శక్తి లేదు సుమతిలో అతి కష్టం మీద విడిపించుకుని రొట్టె ముఖంపై విసిరికొట్టి దూరంగా వెళ్ళికూర్చుంది

తెల్లారింది స్టేషను బయటకొచ్చి నడుస్తోంది

హౌరాబ్రిడ్జి ఒక్కసారి క్రిందకు చూసింది గల గల పారుతూ గంగా నదీనీరు తను యిందులో గెంతి చచ్చిపోతే?

'ఖబడ్దార్' నెత్తిన పళ్ళ బుట్టవాడు తన భాషలో జాగ్రత్త అంటూ ఆమెనో త్రోపు తోసి వెళ్ళిపోతున్నాడు ఇక లాభం లేదు యీ బ్రిడ్జి నుండి బయట పడాలి కలకత్తా నగరంలో

కాలి కొద్దీ సుమతి నడుస్తోంది ఎత్తైన మేడల్ని వచ్చి పోయే ట్రాముల్ని బస్సుల్ని చూస్తూ "ధర్మతల్లా"లో ఆగి దిక్కులు చూస్తోంది దగ్గర్లోనే బస్టాండు బస్సు వచ్చి ఆగింది ఒకామె పరిగెత్తుకుంటూ వచ్చి బస్సు ఎక్కబోయింది యింతలో స్టార్టయింది బస్సు ఆమె ఒక కాలు క్రింద, మరో కాలు బస్సులో

దిగలేదు సరికదా ఎక్కలేకపోతోంది ఎవరో కాలు వేశారు ఆమె చీరపై బస్సు రద్దీలో ఎవరూ యిది గమనించడం లేదు

సుమతి గబుక్కున వెళ్ళి ఆమె ఎడం చెయ్యి పట్టి బలంగా క్రిందకు లాగింది దబ్బున రోడ్డుపై పడి దొర్లారు యిద్దరూ దెబ్బలేం తగల్లేదు బస్సు వెళ్ళిపోయింది

ఆమె లేచి సర్దుకుని అన్నది "థాంక్స్ ఈ రోజు మీరు లేకపోతే ఎక్కడ వుంటున్నారు?"

సుమతికి జవాబుగా ఎం చెప్పాలో తోచలేదు

ఆమె సుమతిని నఖశిఖ పర్యంతం చూసింది

"రండి నాతో" అంటూ దగ్గర్లో వున్న హోటల్‌కు తీసుకెళ్ళి టిఫిన్ ఆర్డరిచ్చింది ఎగ్గు పడుతున్న సుమతి చేత టిఫిన్ బలవంతాన తినిపించింది ఆమె

"నా పేరు సునంద మనమిప్పుడు స్నేహితులం మరోలా భావించక నిర్మొహమాటంగా చెప్పండి ఎవరు మీకు ఏమిటి మీ కథ"

సుమతి తనకు వచ్చీ రాని హిందీ భాషలో జరిగిందంతా చెప్పింది చెప్తున్నప్పుడు దుఃఖాన్ని ఆపుకోలేక వెక్కి వెక్కి ఏడ్చింది

అంతా విన్న సునంద "మరేం బాధపడకు నేను ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్‌లో క్లర్క్‌గా పని చేస్తున్నా నా తల్లి పోయిందగ్గ ర్నుండి ఒక్కదాన్నే వుంటున్నాను నేటి నుండి నీవు నాకు నేను నీకు తోడు "

*   *   *   *   *   *

సుమతికి సునంద యింట్లో కాలం యిట్టే గడిచిపోతోంది

ఒక రోజు సునంద మధ్యలో ఆఫీసు నుండి తిరిగి వచ్చింది ఆమెతో ఒక వ్యక్తి వల్లటి గడ్డంతో దట్టంగా కాకపోయినా, అందంగా చక్కని షేవింగ్‌తో కుడి భుజానికి బెంగాల్ హేండ్ లూం బ్యాగ్‌తో

"యితను అశుతోష్ మంచి ఆర్టిస్ట్" పరిచయం చేసింది సునంద

"నమస్తే" అంది సుమతి ప్రతి నమస్కారం చేసాడు అశుతోష్

"ఈమె గత చరిత్రంతా నీకు చెప్పాను కదా అశూ ఎక్కడైనా చిన్న జాబ్‌లాంటిది చూసి పెద్దూ" అంది సునంద

అశుతోష్ సుమతిని నఖశిఖపర్యంతం చూసి అన్నాడు

"బ్యూటిఫుల్! గవర్నమెంటు ఉద్యోగాలు యిప్పించేటంత శక్తి నాకులేదు మరోలా భావించకపోతే, ఈమె స్ట్రిక్చర్ ఫెంటాస్టిక్ మోడల్‌గా పనిచేస్తావంటే ఒక ఆర్ట్స్ కాలేజీలో ఛాన్స్‌యిప్పించగలను రోజుకుపదిహేనువరకుదొరుకుతాయి ప్రొఫెసర్ అవినాష్‌తో నాకు మంచి పరిచయం వుంది ఈమె యిష్టపడితే అతనితో చెప్పి రికమెండ్ చేయించగలను "

సుమతికి ఏం అర్థం కాలేదు

"ఒక్క మాటలో చెప్పాలంటే నువ్వు పుత్తడి బొమ్మవు సుమతీ నిను మోడల్‌గా



కళ్ళుకద్దుకొని తీసుకుంటారు నువ్వు కాలేజీకి వెళ్ళు అక్కడ నీవు చేయబోయే పని ఎలా వుంటుందో అశుతోష్ చూపిస్తాడు చూడు ఆపైన నీ యిష్టం" అంది సునంద

సరేనని తలూపింది సుమతి అప్పుడు అశుతోష్

"అయితే యిక ఆలస్యం ఎందుకు? యిప్పుడు నేను అటు వైపే వెళ్తున్నాను మీకిప్పుడు యింట్లో పని ఏమీ లేకపోతే బయల్దేరితే మంచిది" అన్నాడు సుమతివైపు చూస్తూ

సుమతి బయల్దేరింది మధ్య దారిలో అశుతోష్ కళ దాని విలువలు అన్న విషయమై చర్చిస్తూ, కళకంకితజీవితాలు కళంకిత జీవితాలు కావని, వ్యభిచారం దొంగతనం కన్నా మోడలింగ్ ఎన్నో రెట్లు నయమని చెబుతున్నాడు సుమతి శ్రోత కాగా అశుతోష్ మాటలాడుతుండగా, వారు మెట్రో సినిమా హాలు మీదుగా చౌరంగివరకు వెళ్ళిన తర్వాత యిటురండి అంటూ ఆమెను ఆర్ట్సు కాలేజీ వైపు తీసుకెళ్ళాడు

కాలేజీలోకి ప్రవేశించిన తర్వాత అశుతోష్ ఆమెను క్లాసులు జరుగుతున్న వైపు తీసుకెళ్ళి 'చేయబోయే' పని ఎలా వుంటుందో చూపించాడు వివిధ భంగిమల్లో, అర్ధ నగ్నంగా శిలా ప్రతిమల్లా నిలబడిన ఎందరో అతివల్ని ఆమె చూసింది ఎన్నెన్నో కళ్లు ఆ శరీరాల్ని తడుముతున్నాయి రక రకాల భంగిమల్లో నిల్చున్న అతివల్లో ఎటువంటి జంకు బెరుకు భయం లేదు ఎన్నో రోజుల నుండి అలవాటు పడిన వారిలా, యిది మామూలే అన్నట్లు నిల్చున్న ఆ శరీరాల్ని చూస్తుంటే సుమతికి సిగ్గేసింది 'ఛీ' అనుకుంది

"ఇదేనా నేను చేయాల్సిన పని?!"

ఆ పైన సుమతి తన్ను తాను సంభాళించుకుంది అక్కడి అతివల కార్య నిర్వహణను తనకున్న విచక్షణా జ్ఞానంతో చర్చించసాగింది ఈ పని తను చెయ్యగలదా? ఒక్క భర్తకి తప్ప మరెవరి కంట పడని ఈ శరీరం యింత మందికి ప్రదర్శన నిమిత్తం అప్పజెప్పాలా?

నో కాకపోతే ఈ పనిని తను తిరస్కరిస్తే

ఎంత అభిమానం చూపిస్తున్నా ఒకరిపై భారంగా ఎన్నాళ్ళు జీవించగలదు?

ఎందరో నిరుద్యోగులున్న ఈ మహా నగరంలో

ఆలోచనల్లో తల మునకలవుతోంది సుమతి

"పదండి" అన్నాడు అశుతోష్

ఉలిక్కిపడి అతని వెంట నడక సాగించింది సుమతి

ప్రొఫెసర్ అవినాష్‌కి సుమతిని పరిచయం చేసాడు అశుతోష్ ఆమెను చూసిన ప్రొఫెసర్ అవినాష్ వారిని ప్రిన్సిపాల్ దగ్గరకు తీసుకెళ్ళాడు ప్రిన్సిపాల్ ఆమెను తీక్షణంగా చూసి తల పంకించి "సరే రేపట్నుండి రమ్మను" అన్నాడు అవినాష్‌ని చూస్తూ

"థాంక్యూ"

* * * * *

సుమతి పనిలో చేరి సుమారు నెల రోజులు కావస్తోంది క్లాసులో గంటల తరబడి నగ్నంగా నిలబడి, మౌనమే భాష్యంగా, స్తబ్దతే వూపిరిగా, నిస్తేజంగా లాక్కొస్తోంది జీవితం తెరలు లేని కిటికీల గుండా, క్లాసులు జరుగుతున్నప్పుడు ప్రక్కనే వున్న 'జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా'లోని వుద్యోగస్తులు వుత్కంఠతో చూసే చూపులు ఆమెకు సర్వ సామాన్యమయ్యాయి ఒక్కోసారి ఆమెకు యిది గూడా ఒక బ్రతుకేనా అన్పించేది కాని

ఇటువంటి సమయంలో సుమతికి పిడుగులాంటి కబురు క్యాషియర్ ఆ రోజు దినసరి

అన్ని రకముల ఊరగాయలకు

అగ్‌మార్క్ కాబడిన

A.S బ్రాండ్ పప్పునూనె

మాన్షన్ బ్రాండ్ నువ్వులనూనె

వాడండి




౪౪ సంవత్సరములుగా ప్రఖ్యాతి గాంచినవి. అన్ని వంటలకు శ్రేష్ఠమైనవి.

అంబటి సుబ్బన్న & కో., సామర్లకోట.

బ్రాంచీలు డాక్టర్ వుళ్ళుక్కీ స్ట్రీటు, తెనాలి, ఫోన్ 3150, 1 3 166 రాజా ముదలియార్ స్ట్రీట్, కలాసిగూడా, సికింద్రాబాదు ఫోన్ 76160

కలకత్తా (ఫోన్ 469941) జెంషెడ్‌పూర్, (ఫోన్ 23219) బరంపురం (ఫోన్ 2043)లలోను ఆంధ్రదేశము ముఖ్య కేంద్రములలోను మా ఏజెంట్లు కలరు, * 5,2 K G ల సైజులు ప్లాస్టిక్ కంటైనర్స్‌లో సప్లై చేయబడుచున్నవి!

# ఫొటో వ్యాఖ్య పోటీ-18 ఫలితాలు



బహుమతి పొందిన వ్యాఖ్య

**"ఆటలలో మేటి విజేతవు నీవు**
**అనురాగం కుక్కపిల్లకు పంచేవు"**

–ఎం స్వయంప్రభ (రాజమండ్రి)

---

చిరునవ్వులు చిందిస్తు ఆటలాడు ఎల్ల
ఏమి నో చెనో? చంక నెక్కె చిన్న కుక్కఎల్ల

–ఎ నరసింహ (హైదరాబాద్)

అందాల పోటీలో పాల్గొనే అబలను కాను
టెన్నిసు ఆటలో వెలిగే ధ్రువతారను నేను

–ఎ శ్రీదేవి ఎ ప్రశాంతి (కడప)

చూపులకు అవ్వ-పేరు నవ్రతిలో వా
టెన్నిస్ ఆటలో మాత్రం తారాజువ్వ!

–టి శ్రీనివాస ప్రసాద్ (శ్రీకాకుళం)

## లక్కీ పేర్లు

ఎ చంద్రశేఖర్ పెదసానగల్లు ఎ వి నరసింహదాసు విజయనగరం ఎం త్రివేణి బృందావన్ కాలనీ జి సత్యనారాయణమూర్తి పెదపాడు ఎ హేమలత గుంటూరు ఆర్ నిర్మల గణపవరం కె సన్నీ అనకాపల్లి కె ఈశ్వర్ నెల్లూరు కె రామకృష్ణ రాజమండ్రి కె శ్రీనివాసరావు రామచంద్రపురం ●

---

జీతం సుమతికి అందిస్తూ "ఇక రేపటి నుండి మీరు రానక్కర్లేదు" అన్నారు

ఆమె ఆశ్చర్యపోయింది ఆ తర్వాత అవాక్కయింది

ఇప్పుడేం చెయ్యాలి? ఇక తన దారి ఎటు? రేపటి నుండి తన జీవితం చుక్కాని లేని నావలా సాగవల్సిందేనా? ఈ యాంత్రిక నగరంలో తన గోడు పట్టించుకునేదెవరు?

సునంద సహకారం ఇక ఎన్నాళ్ళని నిస్సహాయ పరిస్థితిలో చిక్కుకుంది సుమతి

ప్రిన్సిపాల్‌ని వెళ్ళి కలిస్తే?

ముందుగా ప్రొఫెసర్ అవినాష్‌ని కలుసుకుని సంగతి తెలిపితే బావుంటుందనుకుని, వెళ్ళి కలిసి పరిస్థితి వివరించింది ప్రొఫెసర్ అవినాష్ ముందుగా ఆశ్చర్యపోయి, ఆ పైన క్యాషియర్ దగ్గరకెళ్ళి విషయం చర్చించాడు అతడు ప్రిన్సిపాల్ సంతకంతో వున్న ఒక ఆర్డరును ప్రొఫెసర్ అవినాష్‌కి చూపించాడు చదివి ఒక్కసారి నిట్టూర్చాడు ప్రొఫెసర్ అవినాష్

"సారీ ఇలా ఎందుకు జరిగిందో నాకు అర్థం కావడం లేదు ప్రిన్సిపాల్‌ని కల్సుకుందామంటే అతను రెండు రోజుల నుండి కాలేజికి రావడం లేదు వస్తే విషయాన్ని చర్చిస్తాను" అన్నాడు ఆమెకు ధైర్యాన్ని నూరిపోస్తూ ప్రొఫెసర్ అవినాష్

నిరాశకు లోనయింది సుమతి

తను ప్రిన్సిపాల్‌గారి యింటికి వెళ్ళి కాళ్ళా వేళ్ళా పడితేనో

"మీకు అతని యింటి అడ్రసు తెలిస్తే కాస్త రాసివ్వండి నేను వెళ్ళి కలుస్తాను" అంది సుమతి

ప్రొఫెసర్ అవినాష్ ఆమెనొకసారి జాలిగా చూసి చిన్న కాయితంమీద ప్రిన్సిపాల్ వుంటున్న బంగళా అడ్రసు రాసిచ్చాడు సుమతి ఆ కాయితం తీసుకుని నమస్కరించి బయల్దేరింది విషన్నవదనంతో

* * * *

టాలీగంజ్ ఏరియా

అడ్రసు పట్టుకుని యిల్లు వెదకసాగింది సుమతి

చివరకు కన్పించింది చిన్నసైజు బంగళా అది

గేటు దగ్గర వాచ్‌మెన్‌కు అడ్రసు చూపించింది

"ఎవరు కావాలి?"

"ప్రిన్సిపాల్‌గార్ని కలవాలి" అంది సుమతి

"వెళ్ళండి మేడపై చివరి గదిలో వుంటారు" అన్నాడు వాచ్‌మెన్ లోనికి వెళ్లింది సుమతి నిర్మానుష్యంగా వుంది బంగళా

ప్రిన్సిపాల్‌ని కల్సుకుంది 'ఎందుకొచ్చావ్' అన్నట్టు చూడసాగాడామెను పరిస్థితి వివరించింది సుమతి యిటువంటి సమయంలో తనకున్న ఈ చిన్న ఆధారం పోతే బ్రతుకుబట్టబయలు కావాల్సిందేనని, దయ చూపి రక్షించమని చేతులు జోడించింది

ప్రిన్సిపాల్ సుమతిని చూస్తూ "పై అధికారుల నుండి వచ్చిన స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం నేను నడుచుకోవాల్సిందే గొప్ప చికాకు వచ్చి పడిందే నీ పరిస్థితి విన్న తర్వాత తప్పదు మరి ప్రయత్నిస్తాను తీసుకోవడానికి" అంటూ లేచి నవ్వుతూ గట్టిగా కౌగిలిలో బంధించబోయాడు

ఈ హఠాత్సంఘటనను వూహించలేక పోయింది సుమతి

ఒక ప్రిన్సిపాల్ యిటువంటి నీచ పరిస్థితికి దిగజారుతాడని ఆమె అతని కౌగిలి నుండి తప్పించుకోవడానికి ప్ర య త్నిం చుతూ పెనుగులాడి చెంప "చెళ్"మనిపించింది

బుగ్గలు తడుముకున్నాడు ప్రిన్సిపాల్

మెట్లు దిగి దూసుకుంటూ పరిగెడుతోంది సుమతి

ఆమె అడుగుల చప్పుడే ఆమెను "పారిపో పారిపో" అంటూ తరుముతోంది ఆమె పరిగెడుతోంది ●